# గున్నమామిడి కొమ్మమీద..గూళ్ళు రెండున్నాయి..

**చిత్రం: బాలమిత్రుల కథ (1972)**

**పాడినవారు: S జానకి**

**గీతరచయిత: C నారాయణ రెడ్డి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

ఆ.. ఆ అ ఆ ..ఆ అ ఆ ఆ అ ఆ ఆ..ఆ ఆ..

గున్నమామిడీ కొమ్మమీద గూళ్ళు రెండున్నాయి..

గున్నమామిడీ కొమ్మమీద గూళ్ళు రెండున్నాయి..

ఒక గూటిలోన రామచిలకుంది..

ఒక గూటిలోనా కోయిలుందీ!!

గున్నమామిడీ కొమ్మమీద గూళ్ళు రెండున్నాయి..

**చరణం 1:**

ఆ ఆ..చిలకేమో పచ్చనిది.. కోయిలేమొ నల్లనిది

ఐనా ఒక మనసేదో.. ఆ రెంటిని కలిపింది..

ఆ ఆ..చిలకేమో పచ్చనిది.. కోయిలేమొ నల్లనిది

ఐనా ఒక మనసేదో.. ఆ రెంటిని కలిపింది..

పొద్దున చిలకను చూడందే..

ముద్దుగ ముచ్చటలాడందే..

పొద్దున చిలకను చూడందే..
ముదుముద్దుగ ముచ్చటలాడందే..
చివురులు ముట్టదు చిన్నారి కోయిల..
చిలక ఊగదు కొమ్మ ఊయల..ఆ ఆ ఆ..

హోయ్..
గున్నమామిడీ కొమ్మమీద గూళ్ళు రెండున్నాయి..
ఒక గూటిలోన రామచిలకుంది..
ఒక గూటిలోనా కోయిలుందీ!!

గున్నమామిడీ కొమ్మమీద గూళ్ళు రెండున్నాయి..

<u>చరణం 2:</u>

ఆ ఆ.. ఒక పలుకే పలుకుతాయ్.. ఒక జట్టుగ తిరుగుతాయ్..
ఎండైనా వానైనా ఏకంగా ఎగురుతాయ్..
ఆ ఆ.. ఒక పలుకే పలుకుతాయ్.. ఒక జట్టుగ తిరుగుతాయ్..
ఎండైనా వానైనా ఏకంగా ఎగురుతాయ్..

రంగు రూపు వేరైనా..జాతి రీతి ఏదైనా..
రంగు రూపు వేరైనా..తమ జాతి రీతి ఏదైనా..
చిలక కోయిల చేసిన చెలిమి..
ముందు తరాలకు తరగని కలిమీ..ఈ ఈ ఈ..

హోయ్..
గున్నమామిడీ కొమ్మమీద గూళ్ళు రెండున్నాయి..
ఒక గూటిలోన రామచిలకుంది..
ఒక గూటిలోనా కోయిలుందీ!!

గున్నమామిడీ కొమ్మమీద గూళ్ళు రెండున్నాయి..
గున్నమామిడీ కొమ్మమీద గూళ్ళు రెండున్నాయి..

గున్న మామిడీ కొమ్మమీద గూళ్ళు రెండున్నాయి..
గున్న మామిడీ కొమ్మమీద గూళ్ళు రెండున్నాయి..